RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 18 Issue No. 12 (1) Monthly December (1) 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## శ్రీమతి భానుమతి రామకృష్ణ

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (1) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావ వీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. ప్రజాకవి కాళోజీ నారాయణరావు - సాహితీ జీవనం | - బి. భీమమ్మ | 5 |
| 2. తెలుగు కావ్య యుగములో అన్యదేశ్య ప్రయోగాలు | - డా॥. చింతల రాకేశ్ భవాని | 9 |
| 3. భావకవిత్వం - ఆత్మాశ్రయత్వం | - డా॥. డి.ఉదయకుమారి | 12 |
| 4. వెన్నెల రాత్రి వానలో హైకూలాట | - డా॥. జి.వి. రమణ | 16 |
| 5. కా.రా. 'భయం' కథ - ఒక విశ్లేషణ | - డా॥. కె. యన్. సుందరేశ్వరరావు | 19 |
| 6. జానపద విజ్ఞాన పరిశోధన - మౌఖిక విమర్శ | - డా॥. కె.వి. సత్యనారాయణ | 24 |
| 7. తెలంగాణ కథా వికాసంలో రామాచంద్రమౌళి కథలు పరిశీలన | - డా॥. కొప్పు సుభాష్ చంద్రబోస్ | 27 |
| 8. తెలుగు సాహిత్యంలో విద్యావిధానం | - డా॥. వి. గోపాల్ | 33 |
| 9. కనక తప్పెట స్వరాలు - ఎ బి సి డి లు | - కోష్టు గోవిందరావు | 37 |
| 10. రంగు రంగుల పూల పండుగ తెలంగాణ బతుకు పండగ - బతకమ్మ | - గునుగుంట్ల శైలజ | 42 |
| 11. తెలుగు సాహిత్యం - ముస్లిం వాదం | - షేక్ హుస్సేన్ | 46 |
| 12. కులతత్వాన్ని కుళ్ళబొడిచిన వేమన | - డా॥. కె. పుల్లారెడ్డి | 49 |
| 13. డా॥ కాకాని చక్రపాణి నిప్పు నవల-'శీలం' శారీరకమా? మానసికమా? | - మల్లెంబాక వేంకటరావు | 52 |
| 14. తెలంగాణ ఉద్యమంలో సాహితీ సాంస్కృతిక సంస్థల పాత్ర | - అందే కృష్ణయ్య | 56 |
| 15. ఆధునిక సైన్సు పరంగా మహాభారతం | - పోలంరాజు శేషుమణి & | 60 |
| | - వల్లూరు శ్రీనివాస సావర్కార్ | |
| 16. పెద్దింటి అశోక్ కుమార్ కథల్లో గల్ఫ్ వలసలు | - పుప్పాల రవీందర్ | 70 |
| 17. శిశిర వసంతం - పాత్రల చిత్రణ | - సయ్యద్ ఆఫ్రిన్ | 73 |
| 18. నవరస భరితాలు - చిత్ర గీతాలు | - ఉమామహేశ్వరరావు | 77 |
| 19. ఎరుకుల - ఓలి/సుల్ల - కన్యాశుల్కం | - డా॥. గరికపాటి హరిబాబు | 79 |
| 20. బాలాజి ఆవిష్కరించిన జయకాంతన్ హృదయం | - డా॥. డి.యువశ్రీ | 82 |
| 21. మూలవాసి సిద్ధాంతకర్త మాస్టార్జీ జీవితం - సాహిత్యం | - డా॥. గైనిరవి | 85 |
| 22. తెలుగు - ఉర్దూ సంప్రదింపు పరిస్థితిలో భాషాపరమైన కలయిక ..... | - డా॥. వెంకన్న ఐతగాని | 90 |
| | - డా॥. దీపక్ త్ర్యంబక్ మోరే | |
| 23. Culture and Politics: A view on Gond and Lambada.. | - Sivannarayana Bandela | 93 |
| 24. Epistemological Tradition in Indian Sociology .... | - Dr. Ganesh Digal & | 99 |
| | - Dr. Deepika Nayak | |
| 25. The Cult of Jagannatha | - Dr. Nilachal Mishra | 108 |
| 26. Importance of Rice Porridge in Kerala Culture.. | - Lincy Vappurath | 114 |
| 27. Burrakatha : The Story Telling Tradition in AP | - Muppidi Rambabu & | 119 |
| | - Konda Nandu Reddy | |
| 28. Queen of the Kitchen : Who Rules? | - Prof. Y.S.Sharada | 125 |
| 29. Role of Thirunavukkarasar in Bhakti Movement | - K Suhab Salam | 129 |
| 30. समाज मे दलितों का स्तान | - Dr. Usha Kumari | 133 |

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (1) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# వెన్నెల రాత్రి వానలో హైకూలాట

- డా॥. జి.వి. రమణ, తెలుగుశాఖాధిపతి, ఎ.ఎస్.ఆర్. కళాశాల, గుడివాడ, కృష్ణా జిల్లా.

ఆధునిక తెలుగు సాహిత్యంలో వచ్చిన అత్యంత శక్తివంతమైన సాహిత్య ప్రకియ హైకూ. రూపంలో మూడే మూడు లైన్లు. భావంలో ముల్లోకాల్ని ఒడిసి పట్టుకో గలిగేంత విశాలమైంది హైకూ. అత్యంత ఆధునిక భావాల్ని సంతరించుకుని హైకూ విస్తరిస్తోంది. హైకూ జపాన్ నుండి దిగుమతి చేయబడిన

సాహిత్య ప్రక్రియ. హైకూలో 17 అక్షరాలు ఉన్నా అది మన తెలుగు లిపికి సరిపోకపోవడంతో ఇంచుమించు అవే లక్షణాలతో ఇస్మాయిల్, గాలి నాసర రెడ్డికి, బి.వి.వి. ప్రసాద్ (పూలు రాలాయి), పెన్నా శివరామకృష్ణ వంటి కవులు హైకూల్ని రాస్తున్నారు. రూప పరంగా కొత్తగా వచ్చిన సాహిత్య ప్రక్రియ హైకూ.

వస్తు, స్థల, కాలాలు అనే మూడంశాలతో హైకూ సజీవ సంబంధం కలిగి ఉంటుందని చేరా గారభిప్రాయం వేగంగా పరిగెడుతున్న కాలంలో ప్రయాణిస్తున్న పాఠ కుడికి, నిలబడి నిమ్మళంగా నించొని నీళ్ళు తాగటానికి కూడా టైం లేనంత బిజీగా ఉన్న కాలంలో ఇలాంటి రూపంలో చిన్నదైన హైకూను చదవటానికి కేవలం మూడు క్షణాలు సరిపోతాయి. కానీ చదివాక అదిచ్చే శక్తిమాత్రం చెప్పలేనంత. మనసుకు ఊరట, బలహీనత, కొంత ఉత్తేజం కలిగిస్తాయి. ఆధునిక పాఠకునిలో పఠనాశక్తి తగ్గిపోతుంది అనేక అనూహ్య మార్పులు ఇందుకు కారణం కావచ్చు. అలాంటి సమయంలో హైకూ పఠనాశక్తి ని కల్గించే, సులభంగా అర్థమయ్యే సాహిత్య ప్రక్రియ హైకూ.

హైకూ అంటే జీవితాన్ని గాఢంగా, తీవ్రంగా, తీక్షణతతో, మన పరిపూర్ణ అస్థిత్వంతో అనుభవించమే గాని మరొకటి కాదు. జీవతోత్సవంతో ఎగరేసిన జెండా హైకూ. మనం మన చుట్టూ ఉన్న అనేక సంగతులతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధాల్ని కల్గి ఉంటాం. అలా ఉన్నవాటిలో సమన్వయం సాధించ గలిగితే జీవితం ఎంతో గొప్ప ఆనందంగా ఉంటుంది. సమన్వయం లేనప్పుడు సంవేదనలు, సంఘర్షణలే మిగులుతాయి. జీవితానందం శూన్యం.

మన చుట్టూ ఉన్న ప్రకృతి లోనూ, మనుష్యులతోనూ తన్మయత్వం చెందటమే హైకూ లక్ష్యం. ప్రతీ ఒక్కరూ జీవితాన్ని కూలంకషంగా జీవించాలి. మళ్ళీ ఎవరి జీవితాన్ని వాళ్ళే జీవించాలి. ఆస్వాదించాలి. జీవితం కాపీ కాదు. అది నిత్య నూతన సంఘటనలమయం. ఎవరికి వారు అర్థం చేసుకోవాల్సిందే. అర్థం చేసుకున్న వాళ్ళకు అర్థంచేసుకున్నంత. ఇలా జీవితం చుట్టూ అల్లుకున్న అనేక ముళ్ళ కంపల చిక్కుముడుల్ని విప్పుతూ, మనో వికాసం కలిగించే హైకూల్ని రత్నమాల గారు అందిం చాయి. పసితనం నుంచి, మరణించే దాకా మానవ జీవితం వివిధ దశల్ని హైకూలో చిత్రించారు.

ఇంతవరకూ తెలుగులో 'పూలు రాలాయి', 'దృశ్య కావ్యం', 'అకాశ దీపాలు', 'వెన్నల రాత్రి వాన' అనే హైకు కవితా సంపుటాలొచ్చాయి.

ప్రస్తుతం రత్నమాల అందించిన 'వెన్నెల రాత్రి వాన' హైకు కవితా సంపుటంలోని కొన్ని హైకూల్ని పరిచయం చేయడం ఈ వ్యాసోద్దేశం.

హైకూల్ని పరిచయం చేసేముందుగా రత్నమాలగారి గురించి రెండు మాటలు చెప్పాలి. పూర్తి పేరు యదపల్లి రత్నమాల. అక్టోబరు 10, 1973 లో జన్మించారు. సొంతూరు తణుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లో ఉద్యోగం చేస్తున్నారు. హైకూ కవితను పరిచయం చేసిన కొప్పర్తి మాష్టారికి ఈ 'వెన్నల రాత్రి వాన' హైకూ కవితా సంపుటిని అంకితమిచ్చారు.

ఇస్మాయిల్ గారు ఈ పుస్తకానికి 'రత్నమాల మనోముకురం' అనే పేరుతో ముందుమాట రాశారు. అందులో "మనో వికారాన్ని క్షాళనం చేసుకుని హైకూ కవి తన హృదయాన్ని తుడిచిపెట్టిన అద్దంలా ఉంచాలి. అపుడు కావ్య విషయం అతని మనో ముకురంలో ప్రతిబింబిస్తుంది. అతని మనస్సూ, కావ్య వస్తువూ తాదాత్మ్యం చెందుతాయి. కవికీ, కావ్య వస్తువుకి భేదం చెరిగిపోతుంది. కవి తనలో కావ్య వస్తువును చూసు కుంటాడు. వస్తువు కవి కళ్ళతో తనను తాను చూసు కుంటుంది. ఇటువంటి ఐక్యానుభవాన్నించే హైకూ ఉద్భవిస్తుంది" అని అంటారు.

హైకూ కవి తన భావాల్ని పదచిత్రాల ద్వారా వ్యక్తీకరిస్తాడు. వాచ్యం అల్పంగా, వ్యంజనం / వ్యంగ్యం అధికంగా ఉంటుంది.

'హైకూల పరిశీలన'

"వెన్నెల రాత్రి వాన
నేనూ, చందమామా
గూడులోనే దాక్కున్నాం"

వెన్నల రాత్రిలో కురిసే వాన , వెన్నలని కప్పే మేఘాలు మనసునెంతో ఆహ్లాదపరుస్తాయి ఆకాశంలో వెలిసే ఇంద్ర ధనస్సును ఎంత హృద్యంగా చెప్పారో!

వర్షపు ఆనందాన్ని
ఏ చిత్రకారుడో
ఏడు రంగుల్లో చిత్రించాడు. వెన్నెల రాత్రి వాన.
పు - 6.

ప్రకృతిలో అత్యంత సహజంగా సీతాకోకచిలుకా, పువ్వు రెండు రంగులు పులుముకుంటూ ఉన్నాయి. చంటిపిల్ల నాన్న చేతుల వైపు ఆత్రంగా చూడటం ఏదో తెచ్చుంటాడనే విషయం కోసమే.

ఒక్కొక్క హైకూలో ఒక్కొక్క విషయాన్ని చెబుతారు. చిన్ననాటి స్నేహితుల జ్ఞాపకం రైలు ప్రయాణం చేసే వ్యక్తి అనూహ్యంగా చేయి ఊపేది దాని కోసం ఎప్పట్నించో ఎదురు చూస్తుండే కుర్రాడి కోసమే.

**పసిపాప**

పాపాయి
ఏదిచ్చినా
నోటితోనే చూస్తుంది. 'పసిపిల్లలు ఏది చూసినా వారికేదిచ్చినా అన్నింటినీ నోట్లోనే పెట్టుకుంటారు. ఇది చిన్నపిల్లల్లో అత్యంత సహజమైన లక్షణం. అలాగే పాపాయి ఏడ్చినపుడు భుజం మీద వడుకోబెట్టుకుంటాం. ఆ పాపాయి నిద్రపోతుందో, మేలుకోనుందో ఎలా చూడ గలం. చూడలేం. చిన్న చిన్న జీవితానుభవాల్ని కూడా అద్భుతంగా చిత్రించారు రచయిత్రి. పాపాయి ఇప్పుడిప్పుడే మాట్లాడుతోందనీ, ఆ మాటలకు అర్థం ఏ పదకోశంలో ఉందని వెతకాలి' అనంటుంది. పాపాయి ఆడుకోవడం కాదు. పాపాయి నిద్రపోక మనమంతా ఆడుకున్నాం అంటుంది. అలాగే చంటిపిల్లలకు స్నానం అంటే చాలా సరదా. నీళ్ళలో ఆడుకోవటం చాలా యిష్టం. ఎంతసేపటికీ రారు. అక్కడే ఉండాలనుకుంటారు. అయితే పూర్తిగా స్నానం చేయరు. అదే విషయాన్ని చెబుతూ

ఎన్ని గంటలు స్నానం చేసిందో
బొట్టుకూడా చెరగనంత
శుభ్రంగా వచ్చింది చంటిది - వెన్నెల రాత్రి వాన.
పు- 18

పాత డైరీ తెరిచినప్పుడల్లా కొత్త పరిమళం వస్తుంది. మనసులో అనుభూతుల్ని మొలిపించే హైకూ గురించి "వర్షమో వెన్నెలో కురిసింది.

అనుభూతి మొలకెత్తి హైకూ వచ్చిందని అంటారు. మనసులో మధురమైన అనుభూతుల్ని మొలిపించేదే హైకూ కవిత్వం

**చీకటి :**

రాత్రి మబ్బులు ఆకాశంలో చీకట్లో కలిసిపోయాయనీ, వర్షం రావడానికి సూచనగా గాలి వీస్తోందనీ రాత్రిపూటొచ్చే గాలివాన గురించి చెబుతుంది.

చీకటి భయంతో దీపం వెలుగిస్తే తన నీడే తన నిప్పుడు భయపెడుతోందట. మనిషికి చీకటన్నా భయం.

కొన్నిసార్లు తమ నీడను చూసి కూడా భయపడే వారుంటారు. ఇంకా

'అంతా చీకటే
నీ జ్ఞాపకం ఒక్కటే
వెలుగుతోంది.' పు-వెన్నెల రాత్రి వాన. 29. జీవితంలో ఎవరైనా కోల్పోయినప్పుడు మాత్రమే పలికే బరువైన మాట. నిజంగా జ్ఞాపకాలు చాలా బరువైనవి. కొన్నిసార్లు మోయలేం. మరుపే అత్యంత మధురమైంది. జ్ఞాపకాల జాడల వెనకే ఎంత దూరం వెళ్ళినా కొన్నిసార్లు దొరకవు. మాధుర్యాన్నందించే తీపి జ్ఞాపకం తలచుకుని, పట్టుకున్నా దొరకవు. అలాగే అలమర ఆఖరి అరతో జ్ఞాపకాల్ని దాచుకుంది.

చలిచీమల గురించి
'కరెంట్ చీమ
నామధేయం ఎవరు చేశారో
షాక్ లాగే కుట్టింది' - వెన్నెల రాత్రి వాన. పు- 32 అని చీమ లక్షణం గురించి చెబుతుంది. శ్రీశ్రీ అన్నట్లు చీమ విరిగిన కాలి చప్పుళ్ళు కూడా వినగల్గినవాడే కవి అని. ఈ విషయంలో రత్నమాల గారి విషయంలో అక్షరసత్యం.

**పూలచెట్లు**

పూలమొక్క తన పూలన్నీ రాలిపోయినా రాబోయే మొగ్గల్ని చూసి మురిసిపోతుంది. అప్పుడే వచ్చిన మొలక ఈ ప్రపంచాన్నంతటినీ ఆశ్చర్యంగా చూస్తుంటే ఆ మొక్కనే ఆశ్చర్యంగా చూస్తుంటుంది రచయిత్రి.

'తోటలోకి వెళ్ళాను
పూలుకోయబోయి
అక్షరాలు నింపుకొచ్చాను.' పూలతోటలో పూలు కోయకుండా అక్షరాలు నింపుకోవడం ఎంత అదృష్టం.

**శిశిరం గురించి**

'శిశిరం చెట్టు మోడైనా
ఆకుల సంగీతం' - వెన్నెల రాత్రి వాన. పు - 43.

శిశిరం చెట్లు ఆకులన్నీ రాలిపోతాయి. జీవితం చరమాంకం. మోడుబారిపోయిన బతుకు. అవసాన దశకు సంకేతం. ఇలా బాల్య దశ నుంచి చివరిదాక మానవ జీవితాన్ని ప్రతిబింబించే హైకుల్ని అందించారు రత్నమాల గారు.

**ముగింపు**

హైకు రెండక్షరాల ప్రభావితమైన సాహితీ ప్రక్రియ.,
ప్రపంచాన్ని
నిద్రలేపింది.
చిన్న పక్షి కూత - '43 అలాగే నిద్రిస్తున్న సాహితీ ప్రపంచాన్ని తన కూతతో పైకి లేపిన సజీవ పక్షి హైకూ నిత్య నూతన భావుకత్వం, సహజత్వం, సామాన్యత్వం, ఔన్నత్యం, అన్ని లక్షణాలను హైకూలో మనం చూడ వచ్చు. ఇలాంటి మంచి హైకూ కవితా సంపుటిని వెలువరించిన రత్నమాల గారు అభినందనీయులు.

**ఉపయుక్త గ్రంథ సూచిక :**

1. వెన్నెల రాత్రి వాన - రత్నమాల - గాయత్రి గ్రాఫిక్స్ - చిక్కడపల్లి హైదరాబాద్- 2000
2. స్వాతంత్ర్యానంతరం తెలుగు కవిత వస్తువు, రూపం, శిల్పం - డా॥ యస్ శరత్ జ్యోత్స్నారాణి - వేణు గ్రాఫిక్స్ -హైదరాబాదు- 2003.